క్లుప్తంగా

ముత్యాలమ్మ ఆలయంలో భక్తుల రద్దీ



ముత్యాలమ్మను దర్శించుకుంటున్న భక్తులు

మొగల్తూరు: ముత్యాలపల్లిలో ఉన్న శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు భారీగా తరలివచ్చారు. అమ్మవారి దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయప్రాంగణం కిటకిటలాడింది. భక్తుల అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ఈఓ డి.రామకృష్ణంరాజు, ఆలయ చైర్మన్ కడలి మాణిక్యాలరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

గ్రామాల్లో అన్నసమారాధనలు



రామాలయం వద్ద అన్నసమారాధనలో పాల్గొన్న భక్తులు

మొగల్తూరు : శ్రీరామనవమి మహోత్సవాలు ముగింపు సందర్భంగా మొగల్తూరులోని పురాతన రామాలయంలో ఆదివారం అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామంలోని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ అర్చకులు సుదర్శనం లక్ష్మీ నరసింహాచార్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు.

పాతకాలువ వద్ద

మొగల్తూరు : మొగల్తూరు పాతకాలువ ప్రాంతంలో వేంచేసియున్న దండు మారమ్మ జాతర ముగింపు సందర్భంగా ఆదివారం అన్నసమారాధన నిర్వహించారు. మొగల్తూరులోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు.

స్ట్రాంగ్ రూమ్స్ పరిశీలన

నరసాపురం : నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంలను వైఎస్ కళాశాలలో భద్రపరిచారు.ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్స్ వద్ద అదనపు భద్రతను ఏర్పాటు చేశారు. ఆదివారం నరసాపురం తహసీల్దార్ ఎన్ఎస్ఎస్ ప్రసాద్ స్ట్రాంగ్‌రూమ్స్‌ను పరిశీలించారు. భద్రతా సిబ్బందితో మాట్లాడారు. ఎలాంటి ఇబ్బందున్నా తమకు తెలియజేయాలని పేర్కొన్నారు.

వైభవంగా ఆదికేశవస్వామి బ్రహ్మోత్సవాలు



వసంతోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్ : నరసాపురంలోని శ్రీ ఆదికేశవ ఎంబేరుమనార్‌స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఆద్యంతం కన్నుల వైభవంగా జరుగుతున్నాయి. మే నెల 2వ తేదీ వరకూ జరిగే బ్రహ్మోత్సవ ఉత్సవాల్లో భాగంగా ఉదయం, సాయంత్రం వేళల్లో స్వామివారు వాహనాల్లో ఆలయ మాఢవీధుల్లో ఊరేగిన అనంతరం తీర్థప్రసాదాల వినియోగం జరుగుతున్నాయి. ఆదివారం ఉదయం వసంతోత్సవం, రాత్రి గజవాహనంపై స్వామివారి ఆలయ మాఢవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం, సాయంత్రం తిరుమంజనం, తీర్థిప్రసాద గోష్ఠి కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు కె.వెంకటాచార్యులు ఆలయ విశిష్టతను, ఆయా వాహనాల ప్రాధాన్యతను ఆళ్వార్‌ల విశిష్టతలను గురించి భక్తులకు వివరించారు.

స్టార్ క్యాంపెయినర్‌గా ప్రచారానికి సిద్ధం

రూ.60 వేలు జీతం వదులుకుని వచ్చిన వైనం



కప్పల సూర్యప్రకాష్

పాలకొల్లు అర్బన్: వైఎస్సార్‌సీపీకి అనుకూలంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కొందరు కావాలని వ్యక్తిగతంగా విమర్శిస్తూ దారుణంగా కామెంట్లు పెట్టేవారని, వాటన్నింటినీ తట్టుకుని ప్రచారం కొనసాగిస్తున్నామని యలమంచిలి మండలం మట్లపాలెంకు చెందిన కప్పన సూర్యప్రకాష్ (రాజు) చెప్పారు. నేను సైతం.. సీఎం జగన్ కోసం స్టార్ క్యాంపెయినర్ కావాలని దుబాయ్‌లో నెలకి రూ.60 వేలు జీతం వదులుకుని స్వదేశానికి వచ్చానని ఆయన వివరించారు. సుమారు 14 ఏళ్ల దుబాయ్, ఖత్తర్, కువైట్‌లో పనిచేసినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం దుబాయ్‌లో 6 ఏళ్ల నుంచి ఉంటున్నట్టు చెప్పారు. ఎన్ఆర్ఐ బస్సు యాత్రలో పాల్గొనాలని ఎన్ఆర్ఐ కువైట్ కన్వీనర్ మామిడి బాలిరెడ్డి ఆదేశాలిచ్చారన్నారు. ప్రస్తుతం పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) విజయం కోరుతూ ప్రచారం చేస్తున్నట్లు వివరించారు.



పర్యాటకులతో కళకళలాడుతోన్న కాటన్‌పార్కు



బస్టాండ్ నుంచి 216 జాతీయ రహదారి మీదుగా నేరుగా కాటన్‌పార్కుకు వేసిన వంతెన

నరసాపురం పట్టణానికి నయా లుక్

- రూ 1.39 కోట్లుతో కాటన్ పార్కు అభివృద్ధి
- సందర్శకులతో కళకళలాడుతున్న కాటన్ పార్కు
- ప్రతిరోజూ 2వేల మంది సందర్శన

నరసాపురం : పట్టణంలోని రైల్వేస్టేషన్‌రోడ్డులో ఉన్న కాటన్‌పార్కు పర్యాటకులతో కళకళలాడుతోంది. గత పాలకుల నిర్లక్ష్యంతో పూర్తిగా మూతపడ్డ పార్కును రూ.1.39 కోట్లతో గత ఏడాది అభివృద్ధి చేశారు. పర్యాటకుల సంఖ్య విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా వారాంతరాలు, సెలవు దినాల్లో అయితే పర్యాటకులు పెద్దసంఖ్యలో వస్తున్నారు. ముఖ్యంగా పార్కులో ఏర్పాటు చేసిన లైటింగ్ ఆకట్టుకుంటుంది. దీంతో రాత్రిపూట కూడా పర్యాటకుల సంఖ్య పెరిగింది. పట్టణంలో రెండు ప్రధాన పార్కులు ఉన్నాయి. ఇందులో ఒకటి కాటన్‌పార్కు కాగా, మరొకటి శారదా థియేటర్ వద్ద బాలయ్య పార్కు. కాటన్‌పార్కు శిథిలమై దాదావు మూతపడే స్థితికి వచ్చింది. దీంతో ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు దృష్టి పెట్టి పార్కు అభివృద్ధికి చర్యలు చేపట్టారు. పార్కు అభివృద్ధికి ప్రణాళికా అభివృద్ధి సంఘం నిధులు కేటాయించేలా చర్యలు తీసుకున్నారు. మున్సిపాలిటీ కూడా కొంతమేర జనరల్‌ఫండ్స్ కేటాయించి పార్కును సత్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.



విద్యుత్ వెలుగులతో కొత్త అందాలతో కళకళలాడుతున్న కాటన్‌పార్కు

మొన్నటి వరకూ గోదావరి తీరం.. ఇప్పుడు కాటన్‌పార్కు

నరసాపురం చుట్టుప్రక్కల ప్రాంతాల వారికి మొన్నటి వరకూ ఉల్లాసంగా గడపాలంటే గోదావరి తీరం వలందర్‌రేవు, లలితాంభఘాట్ వైపే వెళ్లేవారు. ఇప్పుడు కాటన్‌పార్కు అందాలు కట్టిపడేస్తుండటంతో గోదావరి తీరంలో పర్యాటకుల సంఖ్య తగ్గింది. వేసవి ప్రస్తుతం కాటన్ పార్కుకు ప్రతి రోజూ 2వేల మందిపైనే వస్తున్నారు. బస్టాండ్ ఎదురుగా కాలువపై పార్కుకు నేరుగా చేరుకోవడానికి వంతెన కూడా వేయడం మరింత ఆకర్షణగా ఉంది.





దంచికొడుతున్న ఎండలు



నిర్మానుష్యంగా మారిన మొగల్తూరు జాతీయ రహదారి

మొగల్తూరు: మండలంలో ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 7 గంటల నుండే నేనున్నంటూ సూర్యుడు ప్రత్యక్షమవడంతో ఎండ దాటికి ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు. ఉదయం పదిగంటలకే రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఆదివారం ఉదయం నుంచే భానుడు తన ప్రతాపం చూపడంతో ప్రధాన రహదారులతో పాటు జాతీయ రహదారి బోసిపోయాయి. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వచ్చే వాళ్లు శీతల పానియాల షాపులకు క్యూ కడుతున్నారు. మరోవైపు గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికల ప్రచారాలు హోరెత్తడంతో పోటీలో ఉన్న అభ్యర్థులతో పాటు నాయకులు, అభిమానులు ఎండ వేడికి కుదేలవుతున్నారు. నీడ కనిపిస్తే చాలు కొద్దిసేపు సేదతీరుతూ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

నేడు మూడు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం


నరసాపురం రూరల్: సార్వత్రిక ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా నరసాపురం ఎమ్మెల్యే అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు శనివారం ఉదయం ఏడు గంటల నుంచి నరసాపురం మండలం సరిపల్లి గ్రామంలో శ్రీలంక రోడ్డు నుంచి ప్రజాశీర్వాద ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు ఓ ప్రకటన విడుదల చేశాయి. అలాగే ప్రసాదరాజు గెలుపు కోరుతూ ఆయన కుమారుడు శ్రీకృష్ణంరాజు సోమవారం ఉదయం 7 గంటల నుంచి నరసాపురం మండలంలోని తూర్పుతాళ్ల గ్రామంలో పెద్ద సెంటర్ రోడ్డు నుంచి ప్రజాశీర్వాద ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారు. ప్రసాదరాజు సతీమణి శారదావాణి సోమవారం ఉదయం 7 గంటల నుంచి నరసాపురం పట్టణంలోని 15వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

కాళీపట్నం వంతెనతో సమస్యలకు చెక్

- వేగంగా నిర్మాణం
- హర్షం వ్యక్తం చేస్తున్న వాహనదారులు



కాళీపట్నంలో నిర్మాణం పూర్తిచేసుకున్న వంతెన



ప్రమాదకరంగా కాళీపట్నం వంతెన (ఫైల్)

మొగల్తూరు : నిత్యం రద్దీగా ఉండే కాళీపట్నం వంతెన పనులు పూర్తికావడంతో గ్రామస్తులతో పాటు నిత్యం ఆ గ్రామం గుండా ప్రయాణించే వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాళీపట్నం తూర్పు, పడమర గ్రామాలను కలుపుతూ కాళీపట్నం ప్రధాన కాలువపై వంతెన పనులు పూర్తయ్యాయి. సెంట్రల్ రోడ్ ఫండ్ నిదులు రూ 12 కోట్లు మంజూరుకావడంతో రెండు లెయిన్ల వంతెనతో పాటు జగన్నాదపురం వయా పాతపాడు వరకు రహదారి నిర్మాణ పనులను 2022లో మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం పరిపాలనా అనుమతులు రావడంతో వంతెన, రహదారి పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అధికారులను ఆదేశించడంతో పనులు వేగవంతం చేశారు.

శరవేగంగా నిర్మాణం

కాళీపట్నం కాలువపై శిథిలావస్థకు చేరిన వంతెనను తొలగించి దాని స్థానంలో రెండు లెయిన్ల వంతెన నిర్మాణంతో పాటు కాళీపట్నం నుంచి పాతపాడు వరకు రహదారి నిర్మాణం పూర్తి చేయాలి. ఈ నేపథ్యంలో ముందుగా కాళీపట్నం వంతెన పనులు పూర్తి చేయాలని నిర్ణయించుకున్నారు. దీంతో వంతెన పూర్తి కావడంతో అపరిష్కృతంగా ఉన్న సమస్య పరిష్కారం కావడంపై కాళీపట్నం రెవెన్యూ గ్రామాలైన కాళీపట్నం తూర్పు, పడమర, జగన్నాథపురం, పాతపాడు,కొత్తోట గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రవాణా సౌకర్యాలు అంతంత మాత్రంగా ఉన్న ఆ రోజుల్లో ఈ వంతెనను నిర్మించారు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రామాలు అభివృద్ధి చెందాయి, వాహనదారుల సంఖ్య పెరిగింది. రవాణా సౌకర్యాలు మెరుగుపడినా వంతెన పరిస్థితి మారలేదు. చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు స్పందించడంతో వంతెనకు మోక్షం కలగడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

1980వ దశకంలో నిర్మాణం

సుమారు 1980వ దశకంలో ఈ వంతెనను నిర్మించారు.మండలంలోని కాళీపట్నం పడమర, పాతపాడు, కృష్ణా జిల్లా చిన్న గొల్లపాలెం, పెద్దగొల్లపాలెం గ్రామస్తులు భీమవరం లేదా నరసాపురం రావాలంటే ఈ వంతెన మీదుగా రావాల్సి ఉంది. అలాగే ఇతర గ్రామాలవాసులు ఆవలి గ్రామాలకు వెళ్లాలంటే ఈ వంతెన దాటి వెళ్లాల్సిందే. నిత్యం వందలాది లారీలు, ట్రాక్టర్లు, బస్సులు, ఆటోలు, వేలాదిగా ద్విచక్ర వాహనాలు ప్రయాణిస్తుండటంతో నిత్యం రద్దీగా ఉంటుంది. జాతీయ రహదారి కాళీపట్నం మీదుగా విస్తరించడంతో ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగింది.

సంక్షేమ పాలనను ఆశీర్వదించాలి



పదో వార్డులో ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్న శారదావాణి

నరసాపురం: రాష్ట్రంలో సంక్షేమ పాలనను అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని, అందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్లీ వైఎస్సార్ సీపీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజును గెలిపించాలని ముదునూరి సతీమణి శారదావాణి ప్రజలను కోరారు. భర్త గెలుపు కోరుతూ శారదావాణి పట్టణంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఆదివారం ఆమె పట్టణంలోని పదో వార్డు అధికారి వారి వీధిలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఆమె వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, కౌన్సిలర్లు చిట్టూరి కృష్ణ, వైకేఎస్, కావలి నాని, సోమవరాజు భరత్, అడిదల శరత్, ద్వారా భవానీ, కస్తూరి ఇందిరాదేవి, బర్రి జయరాజు, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, నడపన చిన్ని, బాషాఖాన్, కోటిపల్లి దొరయ్య, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ మావూరి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

సంక్షేమ పాలన అందించడంలో జగనన్న ముందంజ



కాళీపట్నంలో పర్యటిస్తున్న శ్రీ కృష్ణంరాజు

మొగల్తూరు: రాష్ట్రంలోని ప్రజలకు సంక్షేమ పాలన అందించడంలో జగనన్న ముందంజలో ఉన్నారని నరసాపురం వైఎస్సార్ అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు తనయుడు శ్రీ కృష్ణంరాజు అన్నారు. ప్రజాశీర్వాద ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని కాళీపట్నం తూర్పులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామానికి చేరుకున్న ఆయన గంటలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రచారం చేపట్టారు. గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ ఐదు సంవత్సరాలలో చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆకుటుంబానికి చేకూరిన లబ్ధిని వివరించారు. మీ గ్రామంలో ఎమ్మెల్యే ప్రసాదరాజు నాయకత్వంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమలు చేపట్టామన్నారు. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న కాళీపట్నం భూ సమస్యను పరిష్కరించారని, గ్రామంలో అనేక రహదారులు అభివృద్ధి చేశారన్నారు. రాబోయే రోజుల్లో మీ గ్రామం మరింత అభివృద్ధి కావాలన్నా, సంక్షేమ పథకాలు మరిన్ని అమలుకావాలన్నా, మీ రెండు ఓట్లలో ఒక ఓటును అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజుకు, మరో ఓటును పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యదిక మెజారీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజి, వైస్ ఎంపీపీ కవురు సీతామహలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు తనుకుల శ్రీ వెంకటదుర్గ, నాయకులు తణుకుల వెంకన్న, కవరు పెద్దిరాజు, తణుకుల సురేష్, కొల్లాబత్తుల రవికుమార్, కవురు సుబ్రమణ్యం, చల్లా రమేష్, పోతుల నాని, తణుకుల నాగమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

శెట్టిబలిజలకు అధిక ప్రాముఖ్యత



సిద్ధాంతంలో శెట్టిబలిజ మహిళలతో వైఎస్సార్ సీపీ పార్లమెంటు అభ్యర్థి గూడూరి ఉమాబాల

పెనుగొండ : రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శెట్టిబలిజలకు ప్రాముఖ్యత నిచ్చారని నరసాపురం పార్లమెంటు అభ్యర్థి గూడూరి ఉమాబాల అన్నారు. ఆదివారం సిద్ధాంతం ఘటాల దిబ్బ, కృష్ణానందపురం, గరగాలమ్మదిబ్బ,తానేష్ పాలెం, కొబ్బరితోట పాలెం, చింతల పాలెం, ములపర్రు పితాని వారి పాలెంల్లో మహిళలను కలిశారు. ఇతర పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటూ అరకొరగా పదవులు కేటాయించే వారన్నారు. కాని, బీసీలను బ్యాక్ బోన్‌గా భావించి రాజమండ్రి, నరసాపురం పార్లమెంటు స్థానాలతో పాటు, పలు అసెంబ్లీ స్థానాలు బీసీలకు కేటాయించిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. అంతేగాకుండా నామినేటేడ్ పదవుల్లోనూ సముచిత స్థానం కల్పించి మహిళల రాజకీయంగా ఎదుగుదలకు తోడ్పాటునందించారన్నారు. తద్వారా సామాజిక అభివృద్ధి జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సీఎం జగన్‌కు అండగా ఉండాలని కోరారు.కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), జిల్లా ప్రధాన కార్యదర్శి దంపన బోయిన బాబూరావు వెంకట్రామపురం, నడిపూడి సర్పంచ్‌లు పిల్లి అనంతలక్ష్మీ నాగన్న, కడలి బేబీ అన్నపూర్ణ, వెంకట్రామపురం ఎంపీటీసీ పెచ్చెట్టి లలిత, కార్పొరేషన్ డైరెక్టర్లు మామిడిశెట్టి కృష్ణవేణి, బొక్కా అరుణ, శెట్టిబలిజ సంఘాల నాయకులు పెచ్చెట్టి జేమ్మన, యాండ్ర శ్రీను, చింతపల్లి గురుప్రసాద్, జుత్తిగ బాలయ్య, వేండ్ర వెంకటేశ్వర్లు, కుడిపూడి సూరిపండు, కుడిపూడి అమరావతి, కుడిపూడి త్రిమూర్తులు, కడలి శ్రీను పాల్గొన్నారు.

తాగునీటి చెరువు కళకళ





కొత్తపాలెంలో తాగునీటి చెరువును నింపేందుకు ఇంజిన్ల ద్వారా నీటిని తోడుతున్న దృశ్యం, కొత్తపాలెంలో కళకళలాడుతున్న మంచినీటి చెరువు

మొగల్తూరు: ప్రధాన కాలువలు కట్టేవేసేలోపుగా శివారు ప్రాంతాలకు సాగు నీరందించడంతో పాటు తాగునీటి చెరువులను నింపేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. ఇప్పటికే మండలంలోని పలు గ్రామాల్లో ఇంజిన్లు వేసి శివారు ప్రాంతాలకు సాగు నీరు అందిస్తున్నారు. జిన్నూరు కాలువ శివారు గ్రామమైన కొత్తపాలెంలోని మంచినీటి చెరువులో నీటి మట్టం తగ్గడంతో చెరువును నింపేందుకు నాలుగు ఇంజిన్లు ఏర్పాటు చేశారు. దీంతో గత వారం రోజులుగా ఇంజిన్లతో చెరువును నింపే ప్రయత్నం చేస్తుండటంతో ఆదివారం నాటికి సుమారు 5 అడుగుల మేరకు నీటిమట్టం చేరుకుంది. సర్పంచ్ లోకం నాగలక్ష్మి పర్యవేక్షణలో అధికారులు తాగునీటి చెరువును పూర్తి స్థాయిలో నింపారు. దీంతో రాబోయే రోజుల్లో గ్రామంలో ప్రతి ఒక్కరికీ తాగు నీరందిస్తామని సర్పంచ్ నాగలక్ష్మి తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. మరో వైపు ప్రధాన కాలువ కట్టేసే లోపు మంచినీటి చెరువులు, పశువుల చెరువులు పూర్తిస్థాయిలో నింపుకోవాలని ఇరిగేషన్ ఏఈ మోహన్ కృష్ణ తెలిపారు.

ఐదేళ్ల అభివృద్ధిని చూసి ఓటెయ్యాలి

పెనుగొండ: పెనుగొండలో ఐదేళ్లలోనూ, గత పాలకుల 15 ఏళ్లలోనూ జరిగిన అభివృద్ధిని పోల్చి చూసుకుంటే జరిగిన అభివృద్ధి అర్థం అవుతుందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ఆదివారం పెనుగొండలో నిర్వహించిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆత్మీయ సమావేశానికి మహిళలతో సహా ఆర్యవైశ్యులు భారీగా పాల్గొనడం విశేషం. ఐదేళ్లలో కులమత వర్గాలకు అతీతంగా గ్రామంలో ప్రతి ఒక్కరికీ పనులు చేసి పెట్టామన్నారు. గతంలో వివక్ష చూపేవారని, వైఎస్సార్ సీపీ పాలనలో వివక్ష లేదన్నారు. గ్రామాన్ని సైతం ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉంచామన్నారు. 15 ఏళ్లలో చేసిన పనులు ఏకరువు పెట్టుకోవడం కాదని హితవు పలికారు. తమ కాలంలో చేసిన వాటినీ వారి గొప్పగా చెప్పుకోవడం దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. కొన్ని అభివృద్ధి పనులకు టీడీపీ నాయకులే అడ్డుకున్నారన్నారు. ఇది గ్రామంలో అందరికీ తెలుసునన్నారు. ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని, రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుకే వేయాలని కోరారు.

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ పాలనలో పేదలకు అదనపు లబ్ధి



పెనుగొండ తేతలి వారి వీధిలో ప్రచారం చేస్తున్న నరేష్‌రాజు

పెనుగొండ: రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా పేదలకు సంక్షేమాన్ని సీఎం జగన్ అందించారని, కొత్త మేనిఫెస్టో ద్వారా మరింత అదనపు లబ్ధి చేకూరనుందని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు తనయుడు నరేష్ రాజు అన్నారు. ఆదివారం పెనుగొండలో వేంద్ర పేట, గుర్రాల వారి వీధి, చాట్రాది వారి వీధి, జవ్వాదివారి వీధిల్లో శ్రీరంగనాథరాజు, ఉమాబాలలకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుపై వేసి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), ఎంపీటీసీలు బాలం లక్ష్మీ, తాడి సుబ్బిరెడ్డి, పార్టీ నాయకులు పోడూరి రామయ్య, షేక్ ఉమర్ షరీఫ్, నల్లిమిల్లి బాబిరెడ్డి, చిన్నం రామిరెడ్డి, పలివెల శ్రీను, బాలం సత్తిరాజు, కుడిపూడి సత్యనారాయణ,తేతలి చిట్టిరెడ్డి, గుడాల ఏసు పాల్గొన్నారు.

రంగస్థల నటి లలితకుమారికి భారత్ కళారత్న అవార్డు



ఊటీలో భారత్ కళారత్న అవార్డు స్వీకరిస్తున్న కదలి రమాలలిత కుమారి

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు పట్టణానికి చెందిన ప్రముఖ రంగస్థల నటి కదలి రమా లలిత కుమారిని ఊటీలో యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్ సంస్థ భారత్ కళారత్న అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా లలితకుమారి ఆదివారం మాట్లాడుతూ 25 ఏళ్లుగా పౌరాణిక, సాంఘిక పద్య నాటకాలు, నాటికలతో పాటు పలు టీవీ సీరియల్స్‌లో పలు పాత్రల ద్వారా ప్రేక్షకులను మెప్పించినట్టు తెలిపారు. ఊటీలోని ఎన్జీవో సంస్థ భారత్ కళారత్న, ఉగాది పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందజేసి సత్కరించారని వివరించారు. లలిత కుమారికి అవార్డు రావడంపై పలువురు కళాకారులు హర్షం వ్యక్తం చేశారు.

నేడు 12, 9 వార్డుల్లో గుడాల గోపి ఎన్నికల ప్రచారం

పాలకొల్లు అర్బన్: పట్టణంలోని 12 వార్డులో సోమవారం ఉదయం 8గంటలకు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు తెలిపారు. మధ్యాహ్నం 4గంటల నుంచి 9వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని గుడాల గోపికి మద్ధతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించాలని ఆయన కోరారు.

స్టార్ క్యాంపెయినర్‌గా ప్రచారానికి సిద్ధం

- రూ.60 వేలు జీతం వదులుకుని వచ్చిన వైనం
- దుబాయ్ నుంచి వచ్చిన మట్లపాలెం యువకుడు



కప్పల సూర్యప్రకాష్ (రాజు), మట్లపాలెం

పాలకొల్లు అర్బన్: వైఎస్సార్‌సీపీకి అనుకూలంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కొందరు కావాలని వ్యక్తిగతంగా విమర్శిస్తూ దారుణంగా కామెంట్లు పెట్టేవారని, వాటన్నింటినీ తట్టుకుని ప్రచారం కొనసాగిస్తున్నామని యలమంచిలి మండలం మట్లపాలెంకు చెందిన కప్పన సూర్యప్రకాష్ (రాజు) చెప్పారు. నేను సైతం.. సీఎం జగన్ కోసం స్టార్ క్యాంపెయినర్ కావాలని దుబాయ్‌లో నెలకి రూ.60 వేలు జీతం వదులుకుని స్వదేశానికి వచ్చానని ఆయన వివరించారు. సుమారు 14 ఏళ్ల దుబాయ్, ఖత్తర్, కువైట్‌లో పనిచేసినట్టు ఆయన తెలిపారు. ప్రస్తుతం దుబాయ్‌లో 6 ఏళ్ల నుంచి ఉంటున్నట్టు చెప్పారు. ఎన్ఆర్ఐ బస్సు యాత్రలో పాల్గొనాలని ఎన్ఆర్ఐ కువైట్ కన్వీనర్ మామిడి బాలిరెడ్డి ఆదేశాలిచ్చారన్నారు. ప్రస్తుతం పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) విజయం కోరుతూ ప్రచారం చేస్తున్నట్లు వివరించారు.

స్ట్రాంగ్ రూమ్స్ పరిశీలన

నరసాపురం: నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంలను వైఎస్ కళాశాలలో భద్రపరిచారు.ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్స్ వద్ద అదనపు భద్రతను ఏర్పాటు చేశారు. ఆదివారం నరసాపురం తహసీల్దార్ ఎస్ఎస్ఎస్ ప్రసాద్ స్ట్రాంగ్‌రూమ్స్‌ను పరిశీలించారు. భద్రతా సిబ్బందితో మాట్లాడారు. ఎలాంటి ఇబ్బందున్నా తమకు తెలియజేయాలని పేర్కొన్నారు.

మనసున్న మారాజు

- సేవకు మారుపేరు శ్రీరంగనాథరాజు
- సొంత ఖర్చుతో పేద రోగులకు సేవలు
- వరద సమయంలో కొండంత అండ



గుంటూరు ఆసుపత్రిలో స్వయంగా వడ్డిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు (ఫైల్)



కరోనా సమయంలో రూ.50 లక్షలతో పంపిణీ చేసిన నిత్యావసరాలను ప్యాకింగ్ చేయిస్తున్న శ్రీరంగనాథరాజు(ఫైల్)

పెనుగొండ: నియోజకవర్గంలో ఎందరు ప్రజా ప్రతినిధులు ఉన్నా సేవాతత్పరతలో ప్రజలకు అండగా ఉంటూ ఆచంట నియోజకవర్గానికి చెందిన మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆపద్బాంధవుడుగా పేర్గాంచారు. కేవలం ఓట్లు కోసం సేవ కాకుండా, మానవతా దృక్పథంతో నియోజకవర్గంలోనే కాకుండా నలుమూలలా సొంత ఖర్చులతో సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. జిల్లాలో సుపరిచితులుగా ఉన్నా, ఆచంట నియోజకవర్గంలో ప్రజల ఆశీస్సులతో శాసన సభ్యుడిగా ఎన్నికైన నాటి నుంచి నేటి వరకూ కోట్లాది రూపాయల సొంత ఖర్చుతో ఆపద అంటూ వచ్చిన అందరినీ ఆదుకొంటూ అభినందనలు అందుకొంటున్నారు. కరోనా కష్ట కాలం నుంచి ప్రతీ ఏటా వచ్చి గోదావరి వరదల్లోనూ లంక వాసులకే కాకుండా, లంకల్లో ఉండే పశువులకు దాణానందించి మూగజీవాల ఆకలి కష్టాలను తీర్చి రైతన్నలకు అండగా నిలిచారు.

గుంటూరు జీజీహెచ్‌లోనూ...

గృహనిర్మాణ శాఖా మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీరంగనాథరాజును నియమించడంతో అప్పట్లో గుంటూరు జీజీహెచ్ ఆసుపత్రిని సందర్శించి రోగుల సహాయకులు భోజనాలకు పడుతున్న ఇబ్బందులను గుర్తించారు. వెంటనే స్పందించి రూ.2 కోట్లతో ఆసుపత్రి ఆవరణలోనే ఉన్న ఎన్జీఓ హోంను భోజన శాలగా తీర్చిదిద్దారు. అప్పటి నుంచి నిత్యం ఉదయం, సాయంత్రం రెండుపూట్ల సుమారు 1500 మందికి భోజనశాలలో ఉచితంగా భోజనాలు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో పాటు ఆచంట పరిసర ప్రాంతాల నుంచి వైద్యం నిమిత్తం గుంటూరు వెళ్లే రోగుల కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించి సేవలు సత్వరం పొందే విధంగా ఏర్పాట్లు సైతం చేశారు.

వరదల్లో ప్రత్యేక సాయం

గత ప్రభుత్వ కాలంలో వరదలు వస్తే ప్రభుత్వ సాయం అందినపుడే ప్రజా ప్రతినిధులు అందించేవారు. దీనికి భిన్నంగా ఆచంట నియోజకవర్గంలో శాసన సభ్యుడుగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి శ్రీరంగనాథరాజు వరదల సమయంలో లంక వాసులకు అండగా ఉంటూ సొంత ఖర్చులతో భోజన సదుపాయం కల్పించి అండగా నిలిచారు. ఉదయం సాయంత్రం భోజనాలు అందించడంతో పాటు, చిన్నారులకు పాలు అందేలా చర్యలు తీసుకున్నారు. అంతేగాకుండా పశువులకు దాణా అందక అలమటిస్తుండడంతో సొంత ఖర్చులతో దాణా అందించి అండగా నిలిచారు. తాడేపల్లిగూడెంలోని పశువుల కొట్టాం నుంచి ఎండుగడ్డిని అందించి రైతుల మన్ననలు పొందారు. ప్రతీ ఏటా వరదల్లో రైతన్నలకు అండగా ఉంటూ ప్రభుత్వ సాయానికి అదనంగా మరికొంత సాయం చేశారు.

కరోనా కష్ట కాలంలో

రాష్ట్రంలో తొలిసారిగా ఆచంట నియోజకవర్గం పెనుగొండలోనే కరోనా కేసులు నమోదు కావడంతో ప్రజలు విల్లావిలాడి పోయారు. మూడు నెలలు పాటు విరామం లేకుండా లాక్‌డౌన్ విధించడంతో ప్రజల ఇబ్బందులు వర్ణనాతీతం. ఈ తరుణంలో బిచ్చగాళ్లకు, పెనుగొండ సంతమార్కెట్ ఆవాసంగా ఏర్పాటు చేసుకుని ఉంటున్న పాముల పట్టేవాళ్లు, ఎలుకల పట్టేవాళ్లకు ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి భోజన ఏర్పాటు చేశారు. అనంతరం అధికారులు సైతం ఇబ్బందులు పడుతుండడంతో సుమారు 6 వేల మందికి నిత్యం భోజనం సదుపాయం కల్పించి ఆదుకున్నారు. పెనుగొండలోని కుటుంబాల్లో నిత్యావసర వస్తువులు నిండుకోవడంతో సుమారు 20 రకాల నిత్యావసర వస్తువులు, కూరగాయలు సుమారు రూ.50 లక్షల విలువైన ప్రత్యేక కిట్లుగా ఏర్పాటు చేసి సుమారు 10 వేల కుటుంబాలకు ఒక్కరోజులోనే వలంటీర్లు ద్వారా అందించారు.

సేవలు ఇలా

- వరి కోతలు అన్ని ప్రాంతాల్లో ఒకేసారి వచ్చిన తరుణంలో రైతన్నలు ధాన్యం విక్రయాలకు గోనే సంచుల కొరత అధికంగా ఉండడంతో సొంత ఖర్చులతో గోనే సంచులు ఏర్పాటు చేశారు.
- శెట్టి పేట వద్ద పురాతన లాకులను కూల్చకుండా కొత్త లాకులు ఏర్పాటు చేసి గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడంతో నీటి ప్రవాహానికి పాతలాకులు ఇబ్బందికరంగా మారాయి. దీంతో సొంత ఖర్చులతో పాతలాకులను తొలగించారు.
- కోడేరు బ్యాంకు కెనాలలో సీలేరు వాటర్ రాకతో ఏర్పడిన కర్రనాచుతో నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారి శివారు ప్రాంతాలకు నీటి ఎద్దడి ఏర్పడిన తరుణంలో సొంత ఖర్చులతో కర్రనాచు తొలగింపు చేశారు.
- దేవ కెనాల్ పొడవునా ఏర్పడిన నీటి ప్రవాహ అడ్డంకులను తొలగించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నరు.
- నియోజకవర్గంలో గృహనిర్మాణం వేగవంతం చేసేందుకు లబ్ధిదారులకు 50 సిమెంట్ బస్తాలు సబ్సిడీపైనా, గోదావరి నుంచి బొండుమట్టిని ఉచితంగా కేవలం రవాణా చార్జీలకే అందించి సొంతింటి కలకు అండగా నిలిచారు.



వరదల్లో అయోధ్యలంకలో భోజనాల ఏర్పాటు పరిశీలిస్తున్న శ్రీరంగనాథరాజు (ఫైల్)



వరదల్లో సొంత ఖర్చులతో పశుగ్రాసం పంపుతున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు (ఫైల్)



ఏడాది కాలంగా పెనుగొండ కోడి పందేల దిబ్బలో తాగునీటిని అందిస్తున్న శ్రీరంగనాథరాజు



వరదల్లో సిద్ధాంతంలో పశువులకు సొంత ఖర్చులతో పశుగ్రాసం అందిస్తున్న శ్రీరంగనాథరాజు (ఫైల్)

శెట్టిబలిజలకు అధిక ప్రాముఖ్యత



సిద్ధాంతంలో శెట్టిబలిజ మహిళలతో వైఎస్సార్ సీపీ పార్లమెంటు అభ్యర్థి గూడూరి ఉమాబాల

పెనుగొండ: రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శెట్టిబలిజలకు ప్రాముఖ్యత నిచ్చారని నరసాపురం పార్లమెంటు అభ్యర్థి గూడూరి ఉమాబాల అన్నారు. ఆదివారం సిద్ధాంతం ఘటాల దిబ్బ, కృష్ణానందపురం, గరగాలమ్మదిబ్బ,తానేష్ పాలెం, కొబ్బరితోట పాలెం, చింతల పాలెం, ములపర్రు పితాని వారి పాలెంల్లో మహిళలను కలిశారు. ఇతర పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటూ అరకొరగా పదవులు కేటాయించే వారన్నారు. కాని, బీసీలను బ్యాక్ బోన్‌గా భావించి రాజమండ్రి, నరసాపురం పార్లమెంటు స్థానాలతో పాటు, పలు అసెంబ్లీ స్థానాలు బీసీలకు కేటాయించిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. అంతేగాకుండా నామినేటెడ్ పదవుల్లోనూ సముచిత స్థానం కల్పించి మహిళల రాజకీయంగా ఎదుగుదలు తోడ్పాటునందించారన్నారు. తద్వారా సామాజిక అభివృద్ధి జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సీఎం జగన్‌కు అండగా ఉండాలని కోరారు.కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు వెంకట్రామపురం, నడిపూడి సర్పంచ్‌లు పిల్లి అనంతలక్ష్మీ నాగన్న, కడలి బేబీ అన్నపూర్ణ, వెంకట్రామపురం ఎంపీటీసీ పెచ్చెట్టి లలిత, కార్పొరేషన్ డైరెక్టర్లు మామిడిశెట్టి కృష్ణవేణి, బొక్కా అరుణ, శెట్టిబలిజ సంఘాల నాయకులు పెచ్చెట్టి జేమ్స్, యాండ్ర శ్రీను, చింతపల్లి గురుప్రసాద్, జుత్తిగ బాలయ్య, వేండ్ర వెంకటేశ్వర్లు, కుడిపూడి సూరిపండు, కుడిపూడి అమరావతి, కుడిపూడి త్రిమూర్తులు, కడలి శ్రీను పాల్గొన్నారు.

ఐదేళ్ల అభివృద్ధిని చూసి ఓటెయ్యాలి



పెనుగొండలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: పెనుగొండలో ఐదేళ్లలోనూ, గత పాలకుల 15 ఏళ్లలోనూ జరిగిన అభివృద్ధిని పోల్చి చూసుకుంటే జరిగిన అభివృద్ధి అర్థం అవుతుందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ఆదివారం పెనుగొండలో నిర్వహించిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆత్మీయ సమావేశానికి మహిళలతో సహా ఆర్యవైశ్యులు భారీగా పాల్గొనడం విశేషం. ఐదేళ్లలో కులమత వర్గాలకు అతీతంగా గ్రామంలో ప్రతి ఒక్కరికీ పనులు చేసి పెట్టామన్నారు. గతంలో వివక్ష చూపేవారని, వైఎస్సార్ సీపీ పాలనలో వివక్ష లేదన్నారు. గ్రామాన్ని సైతం ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉంచామన్నారు. 15 ఏళ్లలో చేసిన పనులు ఏకరువు పెట్టుకోవడం కాదని హితవు పలికారు. తమ కాలంలో చేసిన వాటినీ వారి గొప్పగా చెప్పుకోవడం దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. కొన్ని అభివృద్ధి పనులకు టీడీపీ నాయకులే అడ్డుకున్నారన్నారు. ఇది గ్రామంలో అందరికీ తెలుసునన్నారు. ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని, రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుకే వేయాలని కోరారు. కార్యక్రమంలో నగరేశ్వర వాసవీ కన్యకపరమేశ్వరి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ నూలి తాతాజీ, వాసవీ సేవా సమితి రాష్ట్ర కార్యదర్శి గ్రంధి రాము, ఎంపీటీసీ నూలి భాను, పంచాయతీ సభ్యులు చేవూరి శ్రీదేవి, కోడూరి హరనాథ్‌కృష్ణ,కోట్ల మోహనరావు, నూలి లక్ష్మణస్వామి, నార్కెడమిల్లి సుబ్రహ్మణ్యం, నెర్కెడమిల్లి రామానందరావు తదితరులు పాల్గొన్నారు.

సర్వాంగ సుందరంగా మున్సిపల్ గెస్ట్‌హౌస్

- 2015లో ఆర్భాటంగా రహదారి బంగ్లాకు శంకుస్థాపన
- అనంతరం పట్టించుకోని వైనం
- పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసిన జగనన్న ప్రభుత్వం



నాడు మున్సిపల్ రహదారి బంగ్లా దుస్థితి



నేడు శోభాయమానంగా మున్సిపల్ గెస్ట్‌హౌస్



నాడు భవనంలోపలి పరిస్థితి



నేడు భవనం లోపల అందంగా తీర్చిదిద్దిన వైనం

పాలకొల్లు సెంట్రల్: రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి శూన్యం. క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తే అప్పట్లో అభివృద్ధి పేరుతో ఆర్భాటంగా పనులు ప్రారంభించి తదనంతరం అరకొరగా వదిలేశారు. మరికొన్ని పనులు శిలాఫలకాల దశలోనే ఆగిపోయాయి. పట్టణంలో వాటర్ వర్క్స్ వద్ద మునిసిపల్ రహదారి బంగ్లా ఉండేది. పట్టణానికి ఏ రాజకీయ ప్రముఖుడు వచ్చినా ఈ బంగ్లాలోనే బస ఏర్పాటు చేసేవారు. ఆ బంగ్లా శిథిలావస్థకు చేరుకుంది. నాడు పుష్కరాల నిధులు రూ.75 లక్షలతో నూతన రహదారి బంగ్లా భవన నిర్మాణం కోసం 2015 పుష్కరాలకు స్థానిక ఎమ్మెల్యే నిమ్మల శంకుస్థాపన చేశారు. ఈ బంగ్లా నిర్మాణం 2019కి కూడా పూర్తి కాలేదు. పనులు పూర్తి కాకుండానే గోడలు బీటలు తీయడం విశేషం. పుష్కరాల అనంతరం ఈ బంగ్లా మందుబాబులకు పేకాట రాయుళ్లకు నిలయంగా మారింది. ఏ పని చేద్దామని కాంట్రాక్టర్లు మెటీరియల్ దింపినా తెల్లవారే సరికి అవి మాయం అయ్యేవి. అక్కడ కనీసం స్టోర్ చేసిన మెటీరియల్‌కు సెక్యూరిటీ కూడా ఉండడంలేదని కాంట్రాక్టర్లు వాపోయేవారు. నాటి టీడీపీ ప్రభుత్వం హయాంలో రూ. 75 లక్షలతో రహదారి బంగ్లా నిర్మాణం అని శిలాఫలకం ఏర్పాటు చేశారు. అధికారులను దీనిపై వివరణ అడిగితే మాత్రం దీని అంచనాలు రూ. 49 లక్షలనే చెప్పేవారు. మరి మిగిలిన రూ. 26 లక్షలు టీడీపీ నాయకులు ప్రచారానికి వేసుకున్నారా లేక వెనకేసుకున్నారా అనేది నేటికీ నియోజకవర్గ ప్రజలకు ప్రశ్నగానే మిగిలింది. ఈ బంగ్లా ప్రహరీ నిర్మాణానికి 9 పర్యాయాలు టెండర్లు పిలవడం గమనార్హం.

బంగ్లాకు నూతన శోభ

వైఎస్సార్ సీపీ జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రహదారి బంగ్లాకు కళ వచ్చింది. నేడు శోభాయమానంగా ఈ రహదారి బంగ్లాను తీర్చిదిద్దారు. నిర్మాణ పనులన్నీ పూర్తి చేసి ప్రహరీకి, భవనానికి రంగులు వేశారు. రహదారి, బంగ్లా పరిసరాలను శుభ్రం చేయించి వాహనాల పార్కింగ్‌కు అనువుగా అభివృద్ధి చేశారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సత్కారం



మార్టేరులో టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సత్కరిస్తున్న మానవతా సంస్థ సభ్యులు

పెనుమంట్ర: పదో తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సత్కరించి నగదు బహుమతులను అందజేశారు. ఆదివారం మార్టేరు రోటరీ భవనంలో జరిగిన మానవతా నెలవారీ సమావేశంలో పెనుమంట్ర మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో మండలస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన పెనుమంట్ర జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన తాడి రాణి సౌమ్యారెడ్డి, మార్టేరు ఎస్వీజీలో సత్తి మాధవిలత, నెగ్గిపూడి గురుకుల పాఠశాలలో సానబోయిన అశ్వవర్ధన్, జుత్తిగ ఉన్నత పాఠశాలలో గీతా ప్రవల్లిక మండల స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించి సత్కరించారు. పెనుమంట్రకు చెందిన గోవిందరాజు కోదండరామ పేద బ్రాహ్మణుడికి కిడ్నీ ఆపరేషన్ నిమిత్తం రూ.15 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం రాజమండ్రికి చెందని ప్రముఖ వైద్యుడు డాక్టర రవికాంత్ ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహించి 110 మంది రోగులను పరీక్షించి అవసరమైనవారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మండల విద్యాశాఖాధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థి దశనుండే మానవతా విలువలు బోధించాలనే మానవతా ఆశయం గొప్పదని సమాజానికి వారు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మానవతా జిల్లా కార్యదర్శి కొత్త సత్యనారాయణ మూర్తి, మండల కార్యదర్శి బండి ప్రసాద్, మండల కోశాధికారి శ్రీనివాసుల మురళీకృష్ణ, సహ కార చైర్మన్ చిర్ల శ్రీనివాస రెడ్డి, పడాల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

పోలింగ్‌కు సిద్ధం



స్వామి నాయుడు

పెనుగొండ: సార్వత్రిక ఎన్నికలకు గానూ ఆచంట నియోజకవర్గంలో మే 13న పోలింగ్‌కు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉన్నామని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి స్వామి నాయుడు అన్నారు. ఆదివారం ఆచంటలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల విధుల నిర్వహణలో ఉన్న సిబ్బంది ఫామ్-12తో పాటు ఎపిక్ కార్డు, డ్యూటీ సర్టిఫికెట్, ఎన్నికల విధి నిర్వహణ ఉత్తర్వులు సమర్పించాలన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల్లో భాగంగా మే 2 నుంచి 5వరకూ హోం ఓటింగ్, ఈవీఎంల కమిషనింగ్ జరుగుతాయన్నారు. మే 8, 9 తేదీలలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు రెండో విడత శిక్షణ ఇస్తామన్నారు. ఎన్నికల విధుల్లో ఉండే డ్రైవర్లు, క్లీనర్లు, వీడియో గ్రాఫర్లు, పోలిస్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్లకు మే 8, 9 తేదీల్లో ఫెసిలిటేషన్ సెంటరుగా ఓటింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పోస్టల్ ఓటింగ్‌కు ఆచంట ఎంవీఆర్ హైస్కూల్ నుం ఫెసిలిటేషన్ సెంటరుగా ఎంపిక చేశామన్నారు. అందులో ఎన్నికల విధులు నిర్వహించే అన్ని వర్గాలకు పోస్టల్ ఓటింగ్ చేపడతామన్నారు. అంతే గాకుండా రిటరింగ్ కార్యాలయంలో మే 10 నుంచి 12 వరకూ అత్యవసర సర్వీసులు వారు పోస్టల్ బ్యాలెట్ దాఖలు చేయవచ్చునన్నారు. త్వరలో బీఎల్ఓల ద్వారా ఓటర్ స్లిప్పులు అందజేస్తానమని, సహాయ రిటర్నింగ్ అధికారులు పోలింగ్ స్టేషన్లలో కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు.

పారదర్శకంగా మేనిఫెస్టో



పాలకొల్లు సెంట్రల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో అన్ని వర్గాల వారికి మేలు చేసేలా పారదర్శకంగా ఉంది. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోరి నెరవేర్చగలిగే పథకాలనే మేనిఫెస్టోలో చేర్చి రాష్ట్ర ప్రజలపై తనకున్న విశ్వసనీయతను చాటుకున్నారు. కూటమి నాయకులు ఎన్ని హామీలు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు.

– ఈరంకి కాశీ విశ్వనాథం, ఏపీ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్

ప్రకటనలకు ముందస్తు ఆమోదం తప్పనిసరి

పెనుగొండ: రాజకీయ పార్టీలు, పోటీలోనిలిచే అభ్యర్థులు ప్రకటనలు జారీ, ప్రచార వీడియోలు జారీ చేసే ముందు తప్పనిసరిగా జిల్లా మీడియా సమన్వయ పర్యవేక్షణ కమిటీ ఆమోదం పొందాలని ఆచంట నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వి.స్వామి నాయుడు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పోటీలో నిలిచిన అభ్యర్థులు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసుకుంటున్నారని తెలిపారు. దీని కోసం ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నియమావళిని మార్గదర్శకాలను అనుసరించి ముందస్తు అనుమతులు తీసుకుని వాటిని ప్రచారం చేసుకోవాల్సి ఉంటుందని వివరించారు. వీడియో వాహనాల ప్రచారంలోనూ ఇదే నియమావళి వర్తిస్తుందని పేర్కొన్నారు. వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల్లో, సినిమా థియోటర్లు, లోకల్ ఛానల్, శాటిలైట్ ఛానల్స్ వంటివాటికి అనుమతులు తప్పనిసరని స్పష్టం చేశారు. అనుమతులు లేకుంటే నియమావళి ఉల్లంఘన కింద పరిగణిస్తామని వివరించారు. సామాజిక మాధ్యమాల్లో, ప్రతికల్లో వస్తున్న అనుకూల వర్తాల నేపథ్యంలో ప్రత్యేక దృష్టి పెట్టామని పేర్కొన్నారు. అయా కథనాలపై సంబంధిత అభ్యర్థుల ఈ-మెయిల్ ఐడీకి, ఫోన్లకు వ్యక్తిగతంగా నోటీసులు జారీ చేస్తున్నామని, వీటికి 48 గంటల్లో వివరణ ఇవ్వాలని స్పష్టం చేశారు.